


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి :04 సంచిక : 361 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ బుధవారం జులై30 2025

### ఏపీ అభివృద్ధిలో

# సింగపూర్ భాగస్వామిగా ఉంటుంది

## మంత్రి టాన్సీ లెంగ్.. ధన్యవాదాలు తెలిపిన సీఎం చంద్రబాబు

-ఏపీ, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామిగా ఉంటుందన్న మంత్రి టాన్సీ లెంగ్

-2019 తర్వాత ఏపీలో వచ్చిన ప్రభుత్వం నుంచి సహకారం ఆగిపోయిందన్న మంత్రి

-సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన ఫలప్రదం కావాలని ఆకాంక్షించిన టాన్సీ లెంగ్

-ధన్యవాదాలు తెలుపుతూ.. సింగపూర్ భాగస్వామ్యం విలువైందన్న చంద్రబాబు

సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనలో ఉండగానే ఆ దేశ మానవనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి టాన్సీ లెంగ్ కీలక ప్రకటన చేశారు. వివిధ రంగాల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేయడమే కాకుండా.. గత ప్రభుత్వ విధానాలను ప్రస్తావిస్తూ ఎక్స్ వేదికగా సింగపూర్ మంత్రి చేసిన ప్రకటన ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఏపీ, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యంగా ఉండేందుకు సిద్దంగా ఉందని ఆ దేశ ట్రేడ్ ఇండస్ట్రీ శాఖలోని మానవ వనరులు, శాస్త్రసాంకేతిక మంత్రి టాన్సీ లెంగ్ స్పష్టం చేశారు.

సీఎం చంద్రబాబుతో జరిగిన సమావేశంపై 'ఎక్స్' (ట్విట్టర్) హ్యాండిల్ లో పోస్టు చేసిన ఆయన ఏపీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక ఇంధనం లాంటి రంగాలు పెట్టుబడులకు అనుకూలమని టాన్సీ లెంగ్ పేర్కొన్నారు.

2



## తప్పు చేసిన వారికి సినిమా చూపించడం ఖాయం: -జగన్ వార్నింగ్

-తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో పీఏసీ మీటింగ్

-హాజరైన జగన్ -త్వరలోనే కొత్త యాప్ తీసుకువస్తున్నట్టు జగన్ ప్రకటన

-వేధింపులకు గురైన వారు ఫిర్యాదు చేయొచ్చని సూచన

తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ (పీఏసీ) సమావేశంలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ ఆసక్తికర ప్రకటన చేశారు. త్వరలో పార్టీ తరఫున ఒక మొబైల్ యాప్‌ను తీసుకువస్తున్నామని, ప్రభుత్వ వేధింపులు లేదా అన్యాయాలకు గురైన వారు ఈ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని ఆయన వెల్లడించారు.జగన్ మాట్లాడుతూ, "త్వరలోనే పార్టీ తరఫున యాప్ విడుదలచేస్తాం. ప్రభుత్వ వేధింపులు జరిగినా, అన్యాయం జరిగినా వెంటనే ఆ యాప్‌లో వివరాలు నమోదు చేయవచ్చు. ఎవరి కారణంగా అయినా అన్యాయంగా ఇబ్బంది పడ్డా, వారిపై ఆ యాప్ లో ఫిర్యాదు చేయొచ్చు... ఆధారాలు కూడా ఆ యాప్‌లో అందించవచ్చు... ఆ ఫిర్యాదు వెంటనే మన డిజిటల్ సర్వర్‌లోకి వచ్చేస్తుంది" అని తెలిపారు.

ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు 'రెడ్‌బుక్ రాజ్యాంగం' నడుస్తోందని ఆరోపిస్తున్న నేపథ్యంలో జగన్ ఈ డిజిటల్



ఉద్యమానికి తెర లేపడం గమనార్హం. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేశ్ 'రెడ్‌బుక్' తీసుకొచ్చారని, తప్పుచేసినవారిని వదిలేది లేదని హెచ్చరించారని జగన్ గుర్తుచేశారు.తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఫిర్యాదులపై కచ్చితంగా పరిశీలన చేస్తామని జగన్ స్పష్టం చేశారు. అన్యాయానికి గురైన వారంతా ఈ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని, ఆధారాలుగా ఉన్న వీడియోలు, పత్రాలను అప్‌లోడ్ చేయవచ్చని సూచించారు. "ఈ ఫిర్యాదులపై పరిశీలన జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయం" అని జగన్ మరోసారి హెచ్చరించారు.



## ప్రధాని మోదీపై విరుచుకుపడిన సోనియాగాంధీ

గాజాలో ఇజ్రాయెల్ సైనిక చర్యలపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సంక్షోభంపై 'నీచమైన మౌనం' వహిస్తున్నారని ఆమె ఆరోపించారు. గాజా ప్రజలకు మద్దతుగా భారతదేశం 'స్పష్టమైన, ధైర్యవంతమైన' వైఖరిని తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. సోమవారం దైనిక్ జాగరణ్‌లో ప్రచురితమైన ఆమె వ్యాసంలో ఈ మేరకు పేర్కొన్నారు.'గాజా సంకట్ పర్ మూక్‌దర్శక్ మోదీ సర్కార్' (గాజా సంక్షోభంపై మౌనంగా ఉన్న మోదీ సర్కార్) అనే శీర్షికతో ప్రచురితమైన తన వ్యాసంలో సోనియా గాంధీ ఇజ్రాయెల్ చర్యలను 'బార్బరిక్' (అనాగరికం), 'జెనోసైడ్' (మారణహోమం)గా అభివర్ణించారు. గాజాలో ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ విధించిన సైనిక నిర్బంధం, ఔషధాలు, ఆహారం, ఇంధన సరఫరాను క్రూరంగా నిరోధించడం 'మానవత్వానికి వ్యతిరేకమైన నేరం' అని ఆమె ఆరోపించారు. గాజా సంక్షోభంపై ప్రధానమంత్రి మోదీ స్పష్టమైన వైఖరి తీసుకోకపోవడం 'రాజ్యాంగ విలువలకు ద్రోహం' అని ఆమె తీవ్రంగా విమర్శించారు. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడులు, ఇజ్రాయెలీ బందీలపై కొనసాగిస్తున్న చర్యలను తాను ఏమీ సమర్థించబోనని సోనియా స్పష్టం చేశారు. అయితే, ఇజ్రాయెల్ ప్రభుత్వం గాజా పౌరులపై చేపట్టిన ప్రతీకార చర్యలు 'అత్యంత దారుణమైనవి, నేరపూరితమైనవి' అని ఆమె ఆరోపించారు. గత రెండేళ్లలో గాజాలో 55,000 మంది పౌరులు, అందులో 17,000 మంది పిల్లలు మరణించారని, చాలా వరకు నివాస భవనాలు ధ్వంసమయ్యాయని, గాజా సామాజిక వ్యవస్థ పూర్తిగా శిథిలమైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

**భారతదేశ చారిత్రక వైఖరి**

1974లో ఇందిరా గాంధీ నాయకత్వంలో పాలస్తీన్ లిబరేషన్ ఆర్గనైజేషన్ (పీఎల్‌వో)ను పాలస్తీనియన్ ప్రజల ఏకైక చట్టబద్ధమైన ప్రతినిధిగా గుర్తించిన మొదటి అరబ్ యేతర దేశంగా భారత్ నిలిచిందని సోనియా గుర్తు చేశారు. 1988లో పాలస్తీన్ దేశాన్ని అధికారికంగా గుర్తించిన మొదటి దేశాలలో భారతదేశం ఒకటని ఆమె పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ దేశాలు మరోసారి భారతదేశం నాయకత్వం కోసం ఎదురుచూస్తున్నాయని, మోదీ 'స్పష్టంగా, ధైర్యంగా, సూటిగా' మాట్లాడాలని సోనియా కోరారు.

## చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగుల కలకలంపై పవన్ కల్యాణ్ సమీక్ష

-చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగుల దాడులు

-ఇటీవలే ఏనుగుల దాడిలో ఓ రైతు మృతి

- తిరుపతి శ్రీవారి మెట్టు మార్గం వద్ద ఏనుగుల సంచారం



గత కొన్నేళ్లుగా ఏనుగులు అటవీ ప్రాంతాలను వదిలి జనావాసాల్లోకి ప్రవేశిస్తూ, పొలాల్లో పనిచేసుకుంటున్న వారిపై దాడులు చేసి చంపేస్తుండడం తెలిసిందే. ఏపీలోనూ ఇలాంటి ఘటనలు చాలా జరిగాయి. ఇటీవలే చిత్తూరు జిల్లాలో రామకృష్ణంరాజు అనే రైతు ఏనుగుల దాడిలో బలయ్యాడు. నిన్న సోమవారం కూడా తిరుపతి శ్రీవారి మెట్టు మార్గంలో పంప్ హౌస్ వద్ద ఏనుగులు కనిపించాయి. సమీపంలోని పొలాలను ధ్వంసం చేశాయి. ఈ నేపథ్యంలో, ఏపీ డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. తన శాఖ అధికారులు ఆయన ఇవాళ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏనుగుల గుంపులు పొలాలపైకి రాకుండా, వాటిని అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం చేశారు. ఏనుగుల సంచారం ఉండే ప్రాంతాల్లో ప్రజలను నిరంతరం అప్రమత్తం చేస్తుండాలని, గ్రామస్తులతో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ఏనుగుల తాకిడిపై వారికి ముందుగా సమాచారం అందిస్తుండాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఏనుగుల ప్రభావిత గ్రామాల్లో అటవీశాఖ సిబ్బంది పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

## పిన్నెల్లి ప్రధాన అనుచరుడు తురకా కిశోర్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

-తనపై ఎఫ్ఐఆర్ లు నమోదు చేయకుండా ఆదేశాలు ఇవ్వాలన్న కిశోర్ -సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు

-పిటిషన్ ను విచారణకు స్వీకరించలేమన్న అత్యున్నత న్యాయస్థానం

వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముఖ్య అనుచరుడు తురకా కిశోర్ కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తురకా కిశోర్ దాఖలు చేసిన రిట్ పిటిషన్ ను విచారణకు స్వీకరించేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది.

తనపై ఇక మీదట ఎలాంటి ఎఫ్ఐఆర్ లు నమోదు చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని కిశోర్ రిట్ పిటిషన్ దాఖలు చేశాడు. ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చాక తనపై 9 కేసులు నమోదు చేశారని, ఇంకా మరికొన్ని ఎఫ్ఐఆర్ లు నమోదు చేయనున్నారని కిశోర్ తన పిటిషన్ లో పేర్కొన్నాడు. అయితే, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం అతడి పిటిషన్ ను డిస్మిస్ చేసింది. మాచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ తురకా కిశోర్ గత ప్రభుత్వ హయాంలో టీడీపీ నేతలపై దాడికి పాల్పడిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో కనిపించాయి. అతడిపై అనేక ఆరోపణలతో కేసులు నమోదయ్యాయి. వాటిలో మూడు హత్యాయత్నం కేసులు కూడా ఉన్నాయి.

ఎన్నికల ఘటనల నేపథ్యంలో, పిన్నెల్లి బ్రదర్స్ అజ్ఞాతంలోకి వెళ్లగా, వారి అనుచరులు కూడా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఈ క్రమంలో, మల్కాజిగిరి జైపురి కాలనీలో తురకా కిశోర్ ను పోలీసులు ఈ ఏడాది జనవరిలో అరెస్ట్ చేశారు.



# ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామిగా ఉంటుంది

భారత్ లో అత్యంత వేగంగా ఎదుగుతున్న రాష్ట్రాల్లో ఒకటైన ఏపీలో ఫుడ్ ఎంపైర్, ఎవర్ వోల్ట్ లాంటి సింగపూర్ కంపెనీలు ఇప్పటికే పెట్టుబడులు, కార్యకలాపాల విస్తరణకు ఎదురుచూస్తున్నాయని తెలిపారు.
అలాగే పోర్టులు, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో పెట్టుబడులతో పాటు భాగస్వామ్యాలకు ఉన్న అవకాశాలపై సీఎం చంద్రబాబుతో చర్చించినట్టు మంత్రి టాన్సీ లెంగ్ స్పష్టం చేశారు. మరోవైపు 2014-2019లో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి నాటి ప్రభుత్వంతో కలిసి పనిచేశామని గుర్తు చేశారు. మాస్టర్ ప్లాన్ రూపకల్పన, నిర్మాణ సహకారాన్ని అందించినట్టు తన ట్వీట్ లో పేర్కొన్నారు. అమరావతిలో స్టార్టప్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు సింగపూర్ కంపెనీలు స్విస్ ఛాలెంజ్ విధానంలో టెండర్ కూడా దక్కించుకున్నాయని గుర్తు చేశారు.
అయితే, 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఈ సహకారం ఆగిపోయిందని అన్నారు. సింగపూర్ కన్సార్టియం కూడా అమరావతి ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చేసిందని టాన్సీ లెంగ్ తన పోస్టులో పేర్కొన్నారు. మళ్లీ ఇప్పుడు చంద్రబాబుతో సమావేశమై ఏపీ అభివృద్ధిపై చర్చించినట్టు ఆయన వెల్లడించారు. సీడ్ క్యాపిటల్ విషయంలో సింగపూర్ కన్సార్టియం పనిచేయకున్నా.. ఏపీలో పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో సాంకేతిక సహకారం అందించటంతో పాటు ప్రపంచబ్యాంకు లాంటి భాగస్వాములతో కలిసి ఏపీ అభివృద్ధి ప్రణాళికల్లో కలిసి పనిచేస్తామని టాన్సీ లెంగ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం సింగపూర్ పర్యటన ఫలప్రదం కావాలని కోరుకుంటున్నట్టు సింగపూర్ మంత్రి తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

**ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం విలువైంది: సీఎం చంద్రబాబు**

వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధమన్న సింగపూర్ మంత్రి టాన్సీ లెంగ్ ప్రకటనకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలియచేశారు. ఏపీ ప్రజల తరపున సింగపూర్ ప్రభుత్వానికి, ఆ దేశ మంత్రి టాన్సీ లెంగ్ కు 'ఎక్స్' వేదికగా సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ సుస్థిరాభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వంతో భాగస్వామిగా ఉండడానికి సింగపూర్ ప్రభుత్వం ముందుకు రావడం సంతోషదాయకమన్నారు.
వివిధ రంగాల్లో ఏపీ-సింగపూర్ కలిసి పనిచేయడానికి టాన్సీ లెంగ్ తో జరిపిన చర్చలు బాటలు వేశాయని సీఎం పేర్కొన్నారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, ఉత్పాదక రంగం, రెన్యూవబుల్ ఎనర్జీ, పోర్టులు, డిజిటల్, ఇన్నోవేషన్, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో కలిసి పనిచేసేందుకు ఈ చర్చలు దోహద పడతాయన్నారు. 90వ దశకం నుంచి సింగపూర్ ప్రభుత్వంతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం చాలా విలువైందని సీఎం చంద్రబాబు తన ట్వీట్ లో పేర్కొన్నారు.
ఏపీ అభివృద్ధి ప్రయాణంలో.. ఆధునిక మౌలిక వసతుల కల్పనలో సింగపూర్ ప్రభుత్వం నుంచి సహకారం ఆశిస్తున్నామని స్పష్టం చేశారు. ఏపీలో అద్భుతమైన ప్రజా తీర్పుతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సంకల్పం తీసుకున్నామన్నారు. స్వర్ణాంధ్ర-2047 సాధన దిశగా అడుగులు వేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో సింగపూర్ దేశ విధానాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని అన్నారు. పట్టణ, గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వేసుకున్న ప్రణాళికలకు సింగపూర్ తోడైతే ప్రజల ఆశలను నెరవేర్చగలమని సీఎం చంద్రబాబు తన ట్వీట్ లో ఆకాంక్షించారు.

# ఇంద్ర కాలనీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల మిడ్ డే మీల్‌ను పరిశీలించిన టిడిపి నేతలు

**ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించిన పట్టణ టిడిపి అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు**

అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :
సుపరిపాలన తొలి అడుగు ప్రచార కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశం మేరకుపట్టణ టిడిపి అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు ఆధ్వర్యంలో టిడిపి సీనియర్ నాయకులు మజ్జూరి నారాయణరావు సహా ఆ పార్టీ శ్రేణులు మంగళవారంపట్టణంలోని ఇంద్రకాలనీలో గల జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు తెన్నులను పరిశీలించారు. ఇందులో భాగంగా టిడిపి నేత వరహాలు బాబు ఆ పార్టీ శ్రేణులతో కలిసి ఆ పాఠశాలలో మిడ్ డే మీల్ తయారు విధి విధానాలు, నాణ్యత గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో తయారుచేసిన మధ్యాహ్నం భోజనంను రుచి చూసిన ఆయన. భోజనం నాణ్యత,రుచి, శుభ్రత తదితర ప్రధాన అంశాలపై అక్కడి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడి ఉన్నత పాఠశాలలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని పట్టణ టిడిపి అధ్యక్షులు వరహాలు బాబు విద్యార్థులు సహా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోమండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు,బూత్ ఇంచార్జి బోడపాటి శ్రీను,పట్టణ ఉపాధ్యక్షులు చిరుకూరి పేర్రాజు, ఎస్సీ సెల్ నాయకులు ఎమ్మెలి దుర్గాప్రసాద్,కుంచె ప్రసాద్,వార్డు సభ్యులు తాటిపాకలోవరాజు,సీనియర్ నాయకులు సలికే రమణ, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ సహ ఉపాధ్యయులు, సిబ్బంది పాల్గొన్నారు.









# విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతుల పంపిణీ

అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో : చుంచులూరు ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం జరిగిన పదవ తరగతి ఫలితాల్లో మొదటి ఐదు స్థానాలు సాధించిన లహరి,సమీరా,చరణ్,కీర్తి,శృతి లకు గ్రామానికి చెందిన కీ.శే.వేమన ఓబయ్య,జయ రత్నమ్మ ల జ్ఞాపకార్థం వారి కుమారులు శ్యాంప్రసాద్,సురేష్,కృష్ణ కిషోర్ లు వరుసగా పది వేలు,ఎనిమిది వేలు,ఆరు వేలు,ఐదు వేలు,నాలుగు వేలు వంతున నగదు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు. విద్యార్థులకు రుచికరమైన విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు,వారిలో పోటీ తత్వం పెంచేందుకు దాతలు ముందుకు వచ్చి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జొన్నా సత్యనారాయణ,విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కలిశెట్టి వెంకట రమణయ్య,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ రమణయ్య,గ్రామానికి చెందిన తంగేడుపల్లి సుబ్బయ్య,ఉపాధ్యాయులు వెంకటరమణయ్య,పెంచల రావు,బాలాజీ,తిరుపాలు,రహీమ,కలిశెట్టి రాజేంద్ర కుమార్,సునీత,యలగాల శ్రీనివాసులు,విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం



అక్షర విజేత అమీన్ సాహెబ్ పాలెం,
నాదెండ్ల మండలం అమీన్ సాహెబ్ పాలెం గ్రామంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో నాదెండ్ల వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాసరావు అమీన్ సాహెబ్ పాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇందిరా తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగ పూర్ణ చంద్ర రావు, గ్రామ పంచాయతీ సర్పంచ్ కామినేని లలితా నాగేశ్వరావు, గుర్రం ఉపేంద్ర, పూనాటి కోటేశ్వరరావు, గుర్రం రామారావు గ్రామ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు..

## 29వ వార్డు "బాబు షూరిటీ మోసం గ్యారెంటీ " కార్యక్రమం

అక్షర విజేత చిలకలూరిపేట
మాజీ మంత్రి వర్యులు విడదల రజిని ఆదేశాల మేరకు 29 వ వార్డు "బాబు షూరిటీ మోసం గ్యారెంటీ " కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ దరియా వలి, పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు జయ, వైస్ ప్రెసిడెంట్ జాను,వైస్ ప్రెసిడెంట్ ఊస రమేష్,పార్టీ ట్రెజరరీ ఇర్రి రాఘవ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సునీత, సాప సైదా వలి , ఆముదాల అంజి,డీలర్ సుభాని, రావటం జరిగింది. 29 వ వార్డ్ కౌన్సిలర్ షేక్. ఈసుబ్ వలి, శివమణి దరియా వలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ దరియా వలి ప్రజలకు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం ఉద్దేశం గురించి ప్రజలకు తెలియపరచడం జరిగింది. 29 వ వార్డులో జరిగిన ఈ కార్యక్రమం లొ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు



# పాయకరావుపేట పిహెచ్సికి వాసవి క్లబ్ మంచినీటి శుద్ధి పరికరం వితరణ

**పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ సుభాష్ కువాటర్ ప్యూరిఫైర్ పరికరం అందజేత**

అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :
ఇక్కడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి (పీహెచ్ సి) వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆ సంస్థ సభ్యులు దాసరి నేస్తాలు,జయలక్ష్మి దంపతుల ఆర్థిక సహాయంతో మంచినీటి శుద్ధి పరికరాన్ని వితరణగా అందజేశారు. వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సత్యన్నారాయణ,వాసు సహా సభ్యుల సమక్షంలో సుమారు 20 వేల రూపాయల విలువ గల వాటర్ ప్యూరిఫైర్ పరికరాన్ని పీహెచ్ సి వైద్య అధికారి డాక్టర్ సుభాష్ కు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ సేవలను ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ సుభాష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కోశాధికారి ప్రదీప్, సభ్యులు కట్టమూరి నూకరాజు,దాసరి రాజ్ కుమార్,తాతాజీ, వెంకటేష్,వెంకటేశ్వర రావు,నాగేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఫ్లోర్ బాల్ జిల్లా సెలక్షన్స్ ..

అక్షర విజేత బాపట్ల,మైలవరం
...ఈనెల 31 తేదీన భట్టిప్రోలు మండలం మైలవరం హై స్కూల్ నందు అండర్ 14 అండర్ 19 బాల బాలికల జిల్లా సెలక్షన్స్ జరుగుతాయని బాపట్ల జిల్లా ఫ్లోర్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్ర ఒక ప్రకటనలో తెలియజేశారు.. ఇక్కడ అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాలా



బాలికలను ఆగస్టు మూడో తారీఖున నర్సరావుపేట లోని కే-రిజ్ ఇంటర్నేషనల్ స్కూల్ నందు జరిగేటువంటి 19వ ఫ్లోర్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హులుగా ప్రకటించబడుతుంది. వివిధ స్కూల్ నుండి వచ్చేటువంటి బాల బాలికలు తమ పుట్టిన తేదీ సర్టిఫికెట్ ని తీసుకొని రావాలని ఈ జిల్లా సెలక్షన్స్ ఐలవరం హెడ్మాస్టర్ అయినటువంటి మాచర్ల .మోహన్ రావు మరియు పి.డి తుమ్మ శ్రీనివాస్ రెడ్డి పరిధిలో జరుగుతాయని తెలియజేయడమయింది సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ం919849632446...

# పాయకరావుపేటలో సుపరిపాలన తొలి అడుగులో టిడిపి నేతల విస్తృత పర్యటన

**ఇంద్ర కాలనీలో ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్న పట్టణ టిడిపి అధ్యక్షులు వరహాలు బాబు**



అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :
సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర హోం,విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు మంగళవారంపట్టణంలోని ఇంద్ర కాలనీలో విస్తృత పర్యటన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన పట్టణ టిడిపి సీనియర్ నాయకులు మజ్జూరి నారాయణరావు,మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు సహాటిడిపి శ్రేనులతో కలిసి ఇంద్ర కాలనీలో గల 76,77 బూత్ లలో ఇంటింటికీ వెళ్లి అధికార కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా టిడిపి నేత వరహాలు బాబు ప్రభుత్వ పథకాల అమలు తీరు తెన్నులపై ఆ కాలనీవాసుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా పట్టణ టిడిపి నేత వరహాలు బాబు ఆ కాలనీవాసుల సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుంకర గణేష్,బూత్ ఇంచార్జి బోడపాటి శ్రీను,పట్టణ ఉపాధ్యక్షులు చిరుకూరి పేర్రాజు, ఎస్సీ సెల్ నాయకులు ఎమ్మెలి దుర్గాప్రసాద్,కుంచె ప్రసాద్,వార్డు సభ్యులు తాటిపాక లోవరాజు, ఆపార్టీ సీనియర్ నాయకులు సలికే రమణ, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.





# రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న చంద్రబాబు సంకల్పం..
# పట్టుదలతో జగన్ కు శిరోభారం, వైసీపీకి రాజకీయ సమాధే : ప్రత్తిపాటి

**- తాను చేసిన విధ్వంసాన్ని సరిచేస్తూనే, ఆర్థిక కష్టాలను అధిగమిస్తూ చంద్రబాబు ప్రజలు మెచ్చేలా పాలన చేయడాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతున్నాడు: ప్రత్తిపాటి.**

**- మానసిక రోగం ఎక్కువయ్యే చివరకు చంద్రబాబు సింగపూర్ పర్యటనపై దుష్ప్రచారం చేసే స్థితికి జగన్ దిగజారాడు : ప్రత్తిపాటి**

**- ఏపీ ప్రభుత్వంతో సింగపూర్లోని ప్రతిష్టాత్మక సంస్థలు చేసుకుంటున్న ఒప్పదాలు.. ఆ దేశ ప్రభుత్వ పెద్దలు, పారిశ్రామికవేత్తల సానుకూలత జగన్ కు కనిపించడం లేదా?**

అక్షర విజేత చిలకలూరిపేట

" అసలు ఎప్పటికీ, ఎవరూ బాగుచేయని విధంగా రాష్ట్రాన్ని తాము నాశనం చేసినా.. చంద్రబాబు, కూటమిప్రభుత్వం తిరిగి ఏపీ పునర్నిర్మాణం దిశగా వడివడిగా అడుగులు వేయడాన్ని జగన్ అండ్ కో జీర్ణించుకోలేకపోతున్నారు. తాము సృష్టించిన ఆర్థికలోటును భర్తీ చేస్తూ, ప్రజలు మెచ్చేలా సంక్షేమపథకాలు అందిస్తూ, మరోవైపు రాష్ట్రాభివృద్ధికి కీలకమైన పెట్టుబడులు సాధించేందుకు, కంపెనీలను ఆకర్షించేందుకు చంద్రబాబు రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తుండటాన్ని జగన్ భరించలేకపోతున్నాడు. తనకున్న మానసిక రోగం రోజురోజుకీ ఎక్కువైపోతూ, ఆయన ప్రశాంతంగా ఉండలేకపోతున్నాడు. ఆ భరించలేని ప్రవర్తనతోనే చంద్రబాబు గొప్ప సదుద్దేశంతో చేపట్టిన సింగపూర్ పర్యటనపై తన అవినీతి మీడియాలో, వైసీపీవారితో బురద జల్లిస్తున్నాడు. చంద్రబాబు కృషి ఫలించి, సింగపూర్ పర్యటన ఫలప్రదమై రాష్ట్రానికి పెట్టుబడులు వస్తే ప్రజలు తన కుట్ర రాజకీయాలను నమ్మరన్న దుర్బుద్ధితోనే జగన్ దుష్ప్రచారానికి తెగబడ్డాడు. సింగపూర్ ప్రభుత్వం, ఆ దేశ పారిశ్రామికవేత్తలు, వ్యాపారదిగ్గజాలు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు వెల్లడించే అంశాలు, రాష్ట్రంలోని అవకాశాలు, వనరుల వినియోగంపై పూర్తి సానుకూలత వ్యక్తం చేస్తూండటం నిజంగా రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి శుభసూచకమైతే, జగన్ కు, వైసీపీకి మాత్రం మింగుడుపడని అంశం.

**జగన్ కు శిరోభారం... వైసీపీకి రాజకీయ సమాధి....**

జగన్ ఎన్ని కుట్రలుచేసినా.. కుయుక్తులు పన్నినా గత ఎన్నికలలో ప్రజలు ఆయన్ని నమ్మలేదు. ఐదేళ్ల రాక్షసపాలనకు అంతంపలికి భారీ మెజారిటీతో కూటమిపార్టీలను గెలిపించి, జగన్ ను కేవలం 11 స్థానాలకే పరిమితం చేశారు. ప్రజలు పచ్చగా ఉంటే, రాష్ట్రం సుభిక్షంగా ఉంటే చూసి తట్టుకోలేని తన విపరీత మనస్తత్వం తనకే చేటు చేస్తుందని జగన్ గ్రహించలేకపోతున్నాడు. చంద్రబాబు సంకల్పం, పట్టుదల ముందు జగన్ దుర్మార్గపు రాజకీయం నిలవదు. రాష్ట్రాభివృద్ధే తన లక్ష్యంగా.... ప్రజల



కష్టాల తొలగింపే ధ్యేయంగా అకుంఠిత దీక్షతో ముందుకు సాగుతున్న చంద్రబాబును ఎవరూ అడ్డుకోలేరు. కూటమిప్రభుత్వం ఏడాదిలో అందించిన సుపరిపాలనతోనే జగన్ కు ఏకధారగా కన్నీళ్లు వస్తున్నాయి. మిగిలిన నాలుగేళ్లలో చంద్రబాబు చేసే అభివృద్ధి.. ప్రజలకు అందించే విలువైన సంక్షేమంతో జగన్ కు భరించలేని శిరోభారం, ఆయన పార్టీ రాజకీయంగా సమాధి కావడం తథ్యం." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

# డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం

**పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టర్ ఆఫీస్ కాన్ఫరెన్స్ హాలు నందు జరిగిన "డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ" సమావేశానికి హాజరు అయిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావుఐపీఎస్**

అక్షర విజేత పల్నాడు జిల్లా

కమిటీ చైర్మన్ పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబుఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎస్పీ యాక్సిడెంట్స్ డేటాను పరిశీలించి ప్రమాదాల నివారణకు పలు సూచనలు చేశారు. గుర్తించిన బ్లాక్ స్పాట్లలో సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత శాఖలైనటువంటి రెవిన్యూ, రవాణా, ఆర్ మరియు బి, నేషనల్ హైవేస్ మరియు ఆరోగ్య శాఖలు పోలీసు శాఖతో సమన్వయం తో పనిచేయాలని ఆయన కోరారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని ,ఫోన్ మాట్లాడుతు డ్రైవ్ చేసేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని,
ద్విచక్ర వాహనాలు నడిపే వారు హెల్మెట్ ధరించేలా చూడాలని ఎస్పీ తెలిపారు. ఎస్పీ యూ టర్న్ దగ్గర సైన్ బోర్డులు, రేడియం స్టిక్కర్లు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.రొంపిచర్ల వద్ద ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఎన్ ఏ ఎం





హైవే పై ఫ్లైఓవర్ నిర్మాణానికి అవకాశాలను పరిశీలించాలని ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ కోరారు. అనంతరం నోడల్ అధికారిఈ డి ఏ ఆర్ యాప్ పైన అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్ తో పాటు జిల్లా రవాణా శాఖ అధికారి వి.సంజీవ కుమార్ , రవాణా శాఖ అధికారులు,మెడికల్ ఆఫీసర్ రవి ఆర్ మరియు బిఈ ఈ , ఆర్టీసీ ఆర్.ఎం అజిత కుమార్
ఎన్ హెచ్ ఏ ఐఅధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని బంగారు ప్రణాళికలకు కార్యరూపంకు రంగం సిద్ధం...

## -ప్రభుత్వ విప్ దివ్య.

అక్షర విజేత కోటనందూరు.

లకాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం ప్రజా పాలనపై పట్టుబిగించిన కూటమి ప్రభుత్వం పేదల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చే దిశగా బంగారు ప్రణాళికలకు కార్యరూపం కు రంగం
సిద్ధమవుతోంది.సమాజంలో ఆర్థిక అసమానతలను రూపుమాపి, ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజా భాగస్వామ్యంతో 2047స్వర్ణ ఆంధ్ర లక్ష్యంగా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం
పీ 4(ఫోర్)కు రూపకల్పన చేసింది. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్య సాధనలో తుని నియోజకవర్గాన్ని
అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వ విఫ్ యనమల దివ్య ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసి అటు ప్రభుత్వ అధికారులు,ఇటు ప్రైవేటు మరియు ప్రజా భాగస్వామ్యం చేస్తున్నారు.20
శాతం పేదలను 10 శాతం ధనికులతో అనుసంధానం చేయడం ద్వారా నిరుపేదలను పేదిరికం నుంచి బయటకు తీసుకుని రావాలన్న ప్రభుత్వ సంకల్పం తుని నియోజకవర్గాన్ని
ముందువరుసలో నిలిపేందుకు ఎమ్మెల్యే యనమల దివ్య ప్రణాళికా యుతంగా అడుగులు కదుపుతున్నారు.%ా%4 పై నిరంతర పర్యవేక్షణతో అధికారులు భాగస్వామ్య దారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తూ స్వర్ణ తుని దిశాదశా మార్చి బోతున్నారు యనమల దివ్య.పేదిరిక నిర్మూలనలో భాగంగా పీ4కార్యక్రమం కింద బంగారు కుటుంబాల దత్తతకు సంబందించి ఎంపికయిన పేదకుటుంబాల జీవన స్థితిగతులు మెరుగు పరిచే బాధ్యలను 24 ప్రభుత్వ శాఖలకు అప్పగించిన నేపథ్యంలో ఎమ్మెల్యే యనమల దివ్య అధికారయంత్రాగానికి మార్గనిర్దేశం
చేసారు.తుని నియోజకవర్గంలో 13
వేల కుటుంబాలను బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దేందుకు ఇప్పటి వరకు 1700మంది మార్గదర్శకులు ముందుకు రావడంపై ఎమ్మెల్యే యనమల దివ్య హర్షం వ్యక్తం చేశారు.తేటగుంట క్యాంప్ కార్యాలయంలో జరిగిన పీ4 సమావేశంలో ప్రభుత్వ నిర్దేశకాలపై ఆమె దిశానిర్దేశం చేసారు.నియోజకవర్గంలో 13,219
కుటుంబాలను దత్తత తీసుకునేందుకు తుని టౌన్ తో పాటు మూడు మండలాల నుంచి
నాలుగు వేల మంది మార్గదర్శకులను నియమించాలని సూచించిన ఆమె ఇప్పటికే 1700మంది పీ4లో భాగస్వామ్యం
అయ్యారని తెలిపారు.ఆర్థికఅసమానతలు లేని నవసమాజ నిర్మాణం కోసం పి ఆర్ దోహదపడుతుందని, ఆర్థిక స్థితిమంతులు పేదల సాధికారితలో భాగస్వామ్యం కావాలని ఆమె పిలుపునిచ్చారు.ఈసమావేశంలో యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి,నార్ల భువన సుందరి, అంకంరెడ్డి రమేష్, ఇనుగంటి సత్యనారాయణ, సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్,కుసుమంచి



సత్యనారాయణ, చోడిశెట్టి త్రిమూర్తి స్వామి, దండెం రామకృష్ణ, బోనం చినబాబు,పెనుమచ్చ నాగేశ్వరరావు, పోలిశెట్టి రామలింగేశ్వర రావు, చొక్కా అప్పారావు, నరహరశెట్టి సూర్యప్రకాష్, దంతులూరి శ్రీనివాసరాజు, చిటికెల శ్రీనివాసరావు,గంట్ల సత్యనారాయణ, తటవర్తి రాజా, అంగుళూరి సుధాకర్,బైరవర్జుల చందు, దంతులూరి బాబు పరవాడ తాతబాబు,కుక్కడపు బాలాజీ మున్సిపల్ కమిషనర్ వెంకట్రావు,
తహాశీల్దార్ జి.ప్రసాదరావు, ఎంపీడీవో సాయి నవీన్ తదితరులు పాల్గొన్నారు.





# మంత్రాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించిన సిపిఎం పార్టీ జిల్లా నాయకులు. వెంకటేశ్వర్లు. కమిటీ సభ్యులు నారాయణ. మండల అధ్యక్షులు హెచ్ జయరాజ్

అక్షర విజేత మంత్రాలయం

మంత్రాలయం మండలంలో ఓ అతిథి గృహం నందు సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులను 28 29 తేదీలలో రెండు రోజులపాటు పార్టీ కార్యకర్తలకు పార్టీ సానుభూతిపరులకు రాజకీయ శిక్షణ అవగాహన కల్పించడం జరిగింది ఈ క్లాసు లను బోధించడానికి సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బి వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నారాయణ. హాజరై క్లాసులను బోధించారు రాబోయే రోజుల్లో పార్టీ విస్తరణ కోసం ప్రతి ఒక్క కార్యకర్త ప్రజల తరఫున పోరాటాలు చేయాలని మంత్రాలయం నియోజకవర్గం లో ప్రజలు ఎదుర్కొంటున్న ఏ ఒక్క పని కూడా వదలకుండా ప్రజల కోసం నిరంతరం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ క్లాసులకు పాల్గొన్న నాయకులు మంత్రాలయం ప్రాంతీయ కమిటీ నాయకులు ఈ తిక్కన మంత్రాలయం మండల నాయకులు హెచ్ జయరాజు కోసిగి మండలం నాయకులు కే రాముడు వివిధ మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలు టి ప్రాణేష్ బి అనిల్ జి సురేష్ టి హనుమంతు రాము తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసీల అభ్యున్నతికి నూతన బాధ్యత - రాష్ట్ర గిరిజన సంక్షేమ కమిటీకి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఎంపిక

అక్షర విజేత. జీలుగుమిల్లి



పోలవరం శాసనసభ్యులు శ్రీ చిర్రి బాలరాజు తాజాగా ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల (గిరిజన) సంక్షేమ కమిటీ సభ్యునిగా ప్రభుత్వం ద్వారా నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ "ఆదివాసీ సమాజ అభివృద్ధికి నేను నిరంతరం కట్టుబడిన వ్యక్తిని. ఈ పదవి నాకు వచ్చినది వ్యక్తిగత గౌరవంగా కాదు, బాధ్యతగా భావిస్తున్నాను. ఇది నా నియోజకవర్గం ప్రజల విజయం. రాష్ట్ర స్థాయిలో గిరిజనుల సమస్యలను, హక్కులను ప్రభుత్వానికి నేరుగా వినిపించే అవకాశం ఈ వేదిక ద్వారా లభించింది. ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకుంటాను. అందరికీ సమాన న్యాయం, సమగ్ర అభివృద్ధి కోసం పని చేస్తాను." అని అన్నారు. ఇప్పటివరకు పోలవరం నియోజకవర్గంలో గిరిజనుల కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేసిన చిర్రి బాలరాజు కి, ఈ పదవి రాష్ట్రంలోని ఆదివాసీ సమాజానికి ప్రాముఖ్యత కలిగించేలా ఉంది. ఈ నియామకం ఆయన సామాజిక చింతనకు మరో గుర్తింపుగా నిలిచింది.

# ప్రతి ఒక్కరూ అమ్మవారి ఆశీస్సులు పొందాలి.....
## -సర్కిల్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవరావు.



అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని శ్రీశ్రీశ్రీ వెంకట సాయి దుర్గ మినీ గూడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డి మార్ట్ ఎదురుగా ఉన్న శ్రీ తలుపులమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఈ పండగ కార్యక్రమాన్నినిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపే వాహనదారులు ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకొని తమ గమ్యాన్ని చేరుకోవాలని అందుకు ఆ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా వారిపై ఉండాలని కోరారు. అలాగే ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ తమ కర్తవ్యాన్ని నిర్వచించాలన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు ఊరగుండ అప్పలరాజు, సెక్రెటరీ పప్పు బాబ్జి, గౌరవ అధ్యక్షులు కపిల్, సలహా సభ్యులు కొయ్యబత్తుల దిలీప్ కుమార్, కసిరెడ్డి శివ నారాయణ, జాయింట్ సెక్రెటరీ గోకడ సంతోష్ కుమార్, ట్రెజరర్ దాసరి కోటి, పుల్లల నాగు, మానస సత్తిబాబు, వనం సత్తిబాబు, చింతాకులనాగేశ్వరరావు , చింతాకుల కోటి,మరి యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



# ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం

## - గొల్లపూడి లో 'సుపరిపాలన లో తొలి అడుగు

అక్షర విజేత విజయవాడ రూరల్ ప్రతినిధి
ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృత ప్రచారం నిర్వహించారు.విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి గ్రామంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత , మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి వారిని ఆప్యాయంగా పలుకరిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ వారికి వర్తింప చేసిన సంక్షేమ పథకాలపై వాకబు చేశారు. పిల్లల విద్యాభ్యాసం గురించి ప్రశ్నించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించారు. సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంపిణీ చేశారు.పంచాయతీ పారిశుధ్య కార్మికులను పలుకరించారు. స్వచ్ఛంధ్ర-స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమన్నారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం, దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్ల సొమ్ము రీ ఎంబర్స్ మెంట్ గురించి ప్రశ్నించారు. సంక్షేమ పథకాల అమల్లో ఉత్పన్నమయ్యే పలు



సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని సచివాలయ సిబ్బందిని, అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ గొల్లపూడి మౌలా నగర్ లో నేడు పర్యటించి ముస్లిం సోదర సోదరీమణుల అభిప్రాయాలను తెలుసుకున్నట్లు పేర్కొన్నారు.వారంతా ఏడాది పాలనలో పథకాల అమలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారన్నారు.ప్రజల బాగోగులు, సంక్షేమ పథకాల వర్తింపు గురించి నేరుగా ప్రజలను అడిగి తెలుసుకుని, ఇంకా వారి జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు అమలు చేయాల్సిన ప్రణాళికలు రూపొందించడం కోసం కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు.శాసనసభ్యులు కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ.. ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడానికి సుపరిపాలనలో తొలిఅడుగు



కార్యక్రమం వేదిక అన్నారు.కూటమి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ సూపర్ సిక్స్ పథకాలను దశల వారిగా అమలు చేస్తోందన్నారు.ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయనున్నట్లు వెల్లడించారు.అన్నదాత సుఖీభవ కింద రైతు సోదరులకు త్వరలోనే పెట్టుబడి సాయం అందజేస్తామని అన్నారు.తొలుత హోంమంత్రి అనిత గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయానికి చేరుకోగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు గాంధీ, రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, గొల్లపూడి ఏఎంసీ చైర్మన్ నర్రా వాసు, ఎన్డీఏ కూటమి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్టాండింగ్ కమిటీ సభ్యునిగా దాడి రమేష్ పోటీ



అక్షర విజేత గోపాలపట్నం:: ఆగస్టు ఆరవ తేదీన స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో విశాక పశ్చిమ నియోజకవర్గం నుండి జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యునిగా 89 వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్ పోటీ చేస్తూ ఎడిసి వర్మ గారికి నామినేషన్ పత్రం అందజేసారు,ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ స్టాండింగ్ కమిటీ సభ్యునిగా పోటి చేసెందుకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే గణబాబు కు క్రృతజ్ఞతలు తెలిపారు.

# పెందుర్తి పి.ఎ.సి.ఎస్. చైర్మన్ గా అయితి సింహాచలం



అక్షర విజేత. పెందుర్తి:: పెందుర్తి పి.ఎ.సి.ఎస్ చైర్మన్ గా జనసేన నాయకులు అయితి సింహాచలం ను ఎమ్మెల్యే పపంచకర్ల మద్దతుతో కూటమి ప్రభుత్వం నియమించింది,ఈ సందర్భంగా పెందుర్తి తాంధ్ర పాపారాయుడు కళ్యాణమండపం లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ సింహాచలం గత చాలాసంవత్సరాలుగా అంటె నేను ప్రజారాజ్యం పార్టీ లొ ఉన్నప్పటినుండి నన్ను అనుసరిస్తూ నా వెన్నంటె నా సొంత తమ్ముడులా ఉన్నాడని అటువంటి వ్యక్తికి పెందుర్తి పి.ఎ.సి.ఎస్ చైర్మన్ గా కూటమి ప్రభుత్వ పెద్దలు నియమించడం ఆనందంగా ఉంది అని అన్నారు,నూతనంగా నియమింపబడిన పిఎసిఎస్ చైర్మన్ అయితి సింహాచలం మాట్లాడుతూ నా గురుసమానులు ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు గారికి జీవితాంతం ఋణపడి ఉంటానని నాపై నమ్మకంతో నాపై ఉంచిన భాధ్యతలను త్రికరణశుద్ధిగా నిర్వర్తిస్తానని అన్నారు,కూటమి నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, అభిమానులు,శ్రేయోభిలాసులు,అయితి సింహాచలం కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు,కార్యక్రమంలో డి.సి.సి.బి చైర్మన్ కోణ తాతారావు,వేగి ధివాకర్,గొర్లె రామానాయుడు,సోమశేఖర్, పార్వతి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నక్కపల్లి రెవెన్యూ శాఖలో దళారుల దందాపై మండల పరిషత్ సభ్యుల ఆగ్రహం

## -ఏజెంట్ ల మధ్యవర్తిత్వంతోనే రెవెన్యూ పనుల పట్ల ప్రజా ప్రతినిధుల ఆందోళన

## -నియంత్రణ చర్యలపై అధికారుల నిలదీసిన మండల సభ్యులు

అక్షర విజేత నక్కపల్లి :
నక్కపల్లి రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ రికార్డుల విషయమై ఏ ఒక్క పని చేయాలన్నా దళారుల దందా లేకుండా న్యాయబద్ధంగా పనులు జరగడం లేదని
ఎంపిటిసి లు కొంద్ర కనకరావు,ఆకేటి గోవిందరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తులు చేశారు. స్థానికమండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి. ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సాధారణ సమావేశంలో
రెవెన్యూ విభాగం అధికారుల పనితీరు పట్ల ఎంపిటిసి సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.మధ్యవర్తి త్వంత్వం లేకుండా రెవెన్యూ కార్యాలయంలో ఏ ఒక్క పని జరగకపోవడం పట్ల ప్రజా ప్రతినిధులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.
నియంత్రణ చర్యలపై సమాధానం చెప్పాలని ఎంపిటిసి సభ్యులు ఆకేటి గోవిందరావు,
కొంద్ర కనకారావులు అధికారులను నిలదీశారు.డిప్యూటీ తహశీల్దార్ నారాయణ రావు మాట్లాడుతూ రెవెన్యూ విభాగంలో
సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో సభ్యులు శాంతించడంతో సభ సజావుగా సాగింది.జగనన్న కాలనీలో రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ జగనన్న కాలనీ ఉందో పరిశీలించి తగిన
చర్యలు కోవవడం ద్వారా పేదలకు ఇచ్చేందుకు వీలుగా కార్యక్రమము చేపట్టాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నందున
దీనిపై ఎటువంటి చర్యలు తీసుకున్నారని ఎంపీటీసీ



అకేటి గోవిందరావు ప్రశ్నించారు.దీనిపై సంబంధించిన విఆర్ఓ,
ఆర్ఐ లు స్పందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.
దీనిపై విచారణ చేపట్టిన మీదట తొలి చర్యలు తీసుకుంటామని
డిప్యూటీ తహశీల్దార్ నారాయణరావు తెలిపారు.
రెవెన్యూ వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని వేంపాడు పిఎసిఎస్ చైర్పర్సన్ వెలగా శ్రీనివాసరావు సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.
మండలంలోని చినదొడ్డి గల్లులో జల జీవన్ మిషన్ పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడం వలన గ్రామస్తులకు తాగునీటి సమస్య తలెత్తిన విషయాన్ని వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగం అధికారులకు ఎంపీడీవో సీతారామరాజు ఆదేశించారు.అలాగే కాగిత,ఉపమాక గ్రామాల్లో కూడా జల జీవన్ మిషన్ పనులు




అసంపూర్తిగా నిలిచిపోవడం వల్ల ఆయా గ్రామాలలో పాల్గొనేటి సమస్య అధికంగా ఉందన్న విషయాన్ని ఆ గ్రామాల సర్పంచ్ లు పోతంశెట్టి రాజేష్,ప్రగడ వీరబాబులు సమావేశంలో ప్రస్తావించారు.సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సభ్యులు కోరారు.
మండల పరిషత్తు సమావేశంనకు గైర్హాజరైన అధికారుల గురించి జిల్లా కలెక్టర్ కు తెలియ చేయాలని ఎంపీటీసీ సభ్యులు
గోవిందరావు, కుంచె మధు లు ఈ సందర్భంగా ప్రస్తావించారు. మండల పరిషత్ సమావేశం నకు మండల స్థాయి అధికారులు రాకపోతే
చర్యలు తీసుకోవాలని పలువురు సభ్యులు
కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దెందుకూరి సీతారామరాజు, డిప్యూటీ ఎంపిడిఓ చలపతిరావు,వైఎస్ ఎంపిపి వీసం నానాజీ,
జడ్పీటీసీ గోసల కాసులమ్మ,పలు ప్రభుత్వ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పైడికొండ గ్రామంలో పామాయిల్ విస్తర్ణ మహోత్సవములు...

## -ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ దివ్య.





అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తొండంగి మండలం పామాయిల్ సాగు ద్వారా రైతాంగం ఆర్దిక పురోభివృద్ధి సాధించగలుగుతారని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య అన్నారు.తొండంగి మండలం పైడికొండలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పామాయిల్ విస్తర్ణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె పామాయిల్ సాగులో ఆధునిక పద్దతులు అనుసరిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు.వ్యవసాయ రంగాన్ని లాభసాటి చేయాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆదిశగా రైతాంగానికి పూర్తి స్థాయిలో చేయూత అందిస్తున్నామన్నారు.సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల ఖాతాలో పడయాయన్నారు .ఈకార్యక్రమంలో సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి, చొక్కా అప్పారావు, ఉద్యానశాఖ అధికారులు ఆర్టికల్చర్ హెచ్ ఓ విజయలక్ష్మి, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఐ రామకృష్ణ కి శాలువాతో సన్మానించిన ఆటో యునియన్ బృందం



నాగల్ గిద్ద)
నాగల్ గిద్దా మండలానికి నూతన ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణ ని ఆటో యూనియన్ అధ్యక్షులు మెథ్రి రాజు, ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు హన్మారెడ్డి, ఆటో యూనియన్ కార్యదర్శి మహ్మద్ ఖలిల్ మరియు ఆటో యూనియన్ బృందంతో మర్యాదపర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతాలు కాపాడుతూ ప్రజలకు చట్టాల పైన అవగాహన కల్పించాలని కోరారు.

# స్థాయి సంఘం ఎన్నికలకు 21 నామినేషన్లు దాఖలు

అక్షర విజేత విశాఖ బ్యూరో:: ఆగస్టు 6న నిర్వహించే జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికకు జూలై 29 మధ్యాహ్నం 3 గంటల వరకు 21 నామినేషన్లు దాఖలు అయ్యాయని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు,జూలై 30 ఉదయం 11 గంటల నుండి నామినేషన్ స్క్రూట్ని ని జరిపిన పిదప అదే రోజు అర్హత కలిగియున్న నామినేషన్ జాబితాను ప్రచురిస్తామని,ఆగస్టు 2 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందని అన్నారు, ఆగస్టు 6న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఎన్నికల ప్రక్రియ, ఓట్ల లెక్కింపు జరుగుతుందని అదే రోజు ఫలితాలు ప్రకటిస్తామని కమిషనర్ తెలిపారు.



# పరిశ్రమల స్థాపన వల్లనే ఆర్థిక ప్రగతి సాధ్యం..



### -ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సహకాలు, రాయితీలపై విస్తృత అవగాహన కల్పించాలి..

### - ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటు పురోగతి సాధించాలి.

### -జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..

అక్షరవిజేత., ఏలూరు:-

పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం కల్పిస్తున్న అనేక ప్రోత్సహకాలు, రాయితీలపై ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల్లో విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు.

మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం జరిగింది. సమావేశంలో అజెండా అంశాలు, పెండింగ్ ధరఖాస్తుల పురోగతి, ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటు అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయ, సహకాలు అందిస్తోందని, కల్పిస్తున్న సౌకర్యాలు, రాయితీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి 15 రోజులకొకసారి డిఐపిసి సమావేశమై పరిశ్రమలకు సంబంధించిన అన్ని అనుమతులను సింగిల్ విండో పద్ధతిలో తక్షణమే మంజూరు చేయడంతోపాటు ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రాయితీలను మంజూరుచేయడం జరుగుతున్నదన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటుకు సంబంధిత నియోజకవర్గ ప్రత్యేక అధికారులు చొరవ
తీసుకోవాలన్నారు. ఇప్పటికే చింతలపూడి నియోజకవర్గానికి సంబంధించి ఎంఎస్ఎంఇ పార్కును ఏర్పాటుచేసుకోవడం జరిగిందన్నారు. ఏలూరు జిల్లాకు ప్రతిష్టాత్మకమైన కార్పెట్ రంగాన్ని మరింత విస్తరించేందుకు ఏర్పాటు చేసే క్లస్టర్ పనులను వేగవంతం చేయాలన్నారు. ఇందుకు సంబంధించి ల్యాండ్ కన్వర్షన్ పూర్తయినందున విద్యుత్, కాలుష్యనియంత్రణ మండలి తదితర శాఖల తరపున చేయవల్సిన పనులను వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. జియో ట్యాంగింగ్ కు అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలన్నారు. కార్పెట్ క్లస్టర్ కు సంబంధించిన డిపిఆర్ ను వేగవంతంగా పూర్తిచేసి రాష్ట్ర, కేంద్రస్థాయి కమిటీలకు సమర్పించే పనులను యుద్ధప్రాతిపధికపై చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గిరిజన ప్రాంతంలో యువత ఏ ఉపాధియూనిట్లపై ఆసక్తి చూపుతున్నారో పరిశీలిస్తే వారికి అవసరమైన అవగాహన కల్పిచేందుకు ఓరియంటేషన్ టీమ్ లను పంపుతామని తెలిపారు. బ్లాక్ రైస్, రెడ్ రైస్ ప్యాకింగ్, వ్యవసాయ, ఉధ్యానవన అనుబంధ ఉపాధియూనిట్లు ఏర్పాటుకు చొరవ
తీసుకోవాలన్నారు. జిల్లాలో ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్లకు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. పిఎం విశ్వకర్మ కింద యూనిట్ల స్థాపనకు లబ్దిదారులతో వర్క్ షాప్ నిర్వహించి లోన్ ప్రోసెస్ పై అవగాహన పరచాలన్నారు. ఈ సందర్భంగా పిఎం విశ్వకర్మ కిట్స్ సరఫరాపై కలెక్టర్ సమీక్షించారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి ఆయా ప్రాంతాల్లో భూములకు సంబంధించిన అంశాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కు కలెక్టర్ సూచించారు.



**జిల్లాలో 161 పరిశ్రమలకు సింగిల్ విండో ద్వారా అనుమతులు..**

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ధరఖాస్తు చేసుకున్న 182 మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు సంబంధించి 161 ధరఖాస్తులకు సింగిల్ విండో ద్వారా అనుమతులు మంజూరు చేశామన్నారు. ఒక ధరఖాస్తు తిరస్కరించగా నిర్ధిష్టకాలపరిమిత లోపు మరో 20 ధరఖాస్తులు పరిశీలన దశలో ఉన్నాయని, వాటిలో నిబంధనలమేరకు ఉన్న ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 7 పరిశ్రమల యూనిట్లకు వడ్డీ, సేల్స్ ట్యాక్స్ రాయితీలకింద రూ.35.06 లక్షలు రాయితీలుగా అందించేందుకు ఆమోదం తెలిపారన్నారు. అదే విధంగా 2 పరిశ్రమలకు పెట్టుబడి రాయితీ కింద రూ.89.33 లక్షలు అందించేందుకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, జిల్లా పరిశ్రమల కేందం అధికారి సుబ్రహమణ్యేశ్వరరావు, పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్ధ జోనల్ మేనేజరు కె. బాజ్జి, లీడ్ బ్యాంక్ మేనేజరు డి. నీలాధ్రి, స్కిల్ డెవలప్ మెంట్ అదికారి ఎన్. జితేంధ్ర, ఎఫ్ఎస్ఎంఇ స్టేట్ కన్వీనర్ వేణుగోపాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నరు.

# దేశ భవిష్యత్తు దశ దిశను మార్చేది విద్యనే.

### -జిల్లాలో ఉత్తమ పి.ఎం శ్రీ స్కూల్ గా బండారుపల్లి, టి.జి.మోడల్ స్కూల్ ఎంపిక.

### -శిలాపలకం ఆవిష్కరణ. -జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

అక్షర విజేత ములుగు ప్రతినిధి:
దేశ భవిష్యత్తు దశ దిశను మార్చేది విద్యనే అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.
మంగళవారం బండారుపల్లి, టి.జి.మోడల్ స్కూల్ పి.యం.శ్రీ. తెలంగాణ మోడల్ స్కూల్ జిల్లాలో ఉత్తమ పి.యం.శ్రీ. స్కూల్ గా ఎంపిక కావడం వలన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో కలసి శిలాఫలకం ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్య పట్ల సానుకూల శక్తితో ముందుకు వెళ్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయిలో ఎదగడానికి అదేవిధంగా ఐఏఎస్, ఐపీఎస్ కావాలన్నా మంచి కలలను కనాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. విద్యార్థి,విద్యార్థిని లు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడం ఉందని, ప్రతి విద్యార్థి శ్రద్ధ, నిబద్ధత, క్రమశిక్షణతో ఎన్ని సమస్యలు వచ్చిన వాటిని ఎదుర్కొని ముందుకు సాగాలని ఆయన తెలిపారు. దేశ భవిష్యత్తు యువత పైనే ఉందని, దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత కూడా మీపై ఉందని విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ తెలిపారు.
పాఠశాల కోసం విడుదలైన నిధులను విద్యార్థులు చదువులో అతున్నత ప్రతిభ ప్రదర్శించడానికి, సృజనాత్మక పెంపొందించుకోవడానికి ఉపయోగించు కోవాలని కోరారు. పి.యం.శ్రీ. పథకంలో భాగంగా టి.జి., మోడల్ స్కూల్ కి విడులైన నిధులను పాఠశాల అవసరాలకు అత్యుత్తమంగా ఖర్చు చేసి జిల్లాలో ఉత్తమ పాఠశాలగా నిలిచినందుకు పాఠశాల ప్రిన్సిపల్ కి, అధ్యాపక బృందానికి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచంద్ర మాట్లాడుతూ, రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా స్వయంగా రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఉండడం వల్ల విద్యాశాఖకి అత్యధిక నిధులు కేటాయిస్తు న్నారని, ఇది మనలాంటి



వెనుకబడిన ప్రాంతాలలో విద్యా అబివృద్ధికి, విద్యార్థుల కి చాలా ఉపయోగపడుతుందని అన్నారు.
ఈ సందర్భంగా పి.యం.శ్రీ.పథకంలో భాగంగా పాఠశాలకు మంజూరు అయిన సంగీత పరికరాలను కలెక్టర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ తో కలసి విద్యార్థులకి అందజేశారు.
ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సింగారం దేవకి, మండల విద్యాధికారి తిరుపతి, జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్ అర్షం రాజు, పాఠశాల అధ్యాపకులు సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ముకుందపురంలో కలెక్టర్ పర్యటన..





అక్షర విజేత మాడుగుల
మండలం లొ ముకుంద పురం గ్రామంలో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ మంగళవారం ఉదయం సుడిగాలి పర్యటన చేశారు. గ్రామానికి విచ్చేసిన కలెక్టర్ ముందుగా గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించి తడి చెత్త పొడి చెత్త కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం సచివాలయంలో అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు ముందుగా సచివాలయ సిబ్బంది కొత్తగా వచ్చిన వారిని పరిచయం చేసి వారి వివరాలు సేకరించారు. గ్రామంలో నెలకొన్న పలు సమస్యలును గ్రామ సర్పంచ్ కర్రి గణేష్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా దీర్ఘకాలంగా భూమి సమస్యలు అలాగే ఉండిపోయాయని సర్పంచ్ తెలియజేయగా దీనిపై స్పందించిన కలెక్టర్ ఇక్కడి రెవిన్యూ సమస్యలు తక్షణమే పరిస్కరించాలని. తహసీల్దార్ రమాదేవి ని ఆదేశించారు. అలాగే గ్రామంలో నెలకొన్న పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని.
ఎంపీడీఓ అప్పారావు ను ఆదేశించారు. కొంత మంది సిబ్బంది పనితీరు సరిగా లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు.పనితీరు మార్చుకొక పోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ప్లాస్టిక్ వాడకంపై మహిళలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకం వలన జరిగే అనర్ధాలను ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డి.పి.ఓ.ఈసందీప్. జిల్లా పరిషత్ సీఈవో పి. నారాయణమూర్తి. ఏ.పీ. డి.బి. శ్రీనివాస్.డి.పి.ఆర్.సి. డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఇంచార్జి ఈ వో పీర్డీ పీ ఎల్ సతీష్ కుమార్. ఎంపీటీసీ దండి నాగ రత్నం ఉప సర్పంచ్ టి శివ కుమారి మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు


# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం అందించాలి.

### ఐ-విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

అక్షర విజేత ములుగు ప్రతినిధి:
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేర్కొన్నారు.
బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసుల నమోదు, పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం తదితర అంశాలపై జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలిసి నిర్వహించారు.షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నమోదైన అట్రాసిటీ కేసులు, పరిష్కరించిన కేసులు, బాధితులకు అందిన పరిహారం గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో కేసు పూర్వాపరాలను పరిశీలించి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ హాస్టళ్లను సందర్శిస్తు న్నామని, హాస్టల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో బోర్ల మంజూరు అసలైన లబ్ధిదారులకు అందించామని అన్నారు.
ఈ సందర్భంగా మానిటరింగ్ కమిటీ సభ్యులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా కేంద్రం లో అంబేద్కర్ కమ్యూనిటీ భవన నిర్మించాలని సభ్యులు కోరారు. ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత ఇవ్వాలని సభ్యులు కోరారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరగా, రేపటి సమాజ నిర్మాతలైన యువత డ్రగ్ మహమ్మారి భారిన పడకుండా కాపాడ వలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, డ్రగ్స్ నిర్మూలనకై అన్ని శాఖలకు చెందిన




అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా చేసే పాత నేరస్తులపై గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ అన్నారు.
డి ఎస్ పి కిషోర్ కుమార్ మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల విషయంలో త్వరిత గతిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎఫ్ఐఆర్, చార్జిషీట్, పరిష్కారం అయిన కేసులు, విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.
ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్ నాయక్, మున్సిపల్ కమిషనర్ సంపత్,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి, సునర్కని రాంబాబు, మురకుంట్ల నరేందర్, చింత కృష్ణ, బానోతు రాము నాయక్, తహసీల్దార్లు, జిల్లా అధికారులు, ఎంపి డి ఓ లు, తదితరులు పాల్గొన్నారు



# స్థానిక ఏరియా ఆసుపత్రి అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలి


### చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ కోరారు

### స్థానిక చింతలపూడి ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ హోదాలో పాల్గొన్న ఎమ్మెల్యే

అక్షరవిజేత,. చింతలపూడి:-
చింతలపూడి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం లో స్థానిక ఎమ్మెల్యే పాల్గొన్నారు ముందుగా వైద్య సేవలు పొందుతున్న బాధితులను ఆసుపత్రి సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు కార్యక్రమాన్ని ఉద్దేశి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో ఆసుపత్రిని అభివృద్ధి చేసేందుకు అందరూ కృషి చేయాలని అవసరం మేరకు కావలసిన సహకారం కూడా అందుతుందని అన్నారు

**ఆసుపత్రికి వచ్చిన వారు సంతృప్తి చెందాలి అని ఎమ్మెల్యే అన్నారు**

చుట్టుపక్కల దూరప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వచ్చేది కేవలం బడుగు బలహీన సామాన్య మధ్యతరగతి పేద ప్రజలు ఎక్కువగా పలు రకాల ఆరోగ్య సమస్యలతో వస్తుంటారని వచ్చిన భాదితులు పట్ల ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఆసుపత్రిలోని వైద్యాధికారులు సిబ్బందితో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం నుంచి వెలువడే నిధులను ఏ మాత్రం




వృధా కాకుండా దుర్వినియోగం చెయ్యకుండా అన్ని రకాల సదుపాయాలతో వైద్య పరీక్షలకు కావాల్సిన పరికరాలకు సంబంధించి నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని అంతేకాకుండా అనారోగ్యంతో వచ్చిన పేషెంట్లకు డాక్టర్లు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ బాధితులకు భరోసాగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే రోషన్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరెంటెంట్ తో పాటు ఆస్పత్రి డైరెక్టర్లు దేవా-భారతి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కార్మిక సంక్షేమ బోర్డును పటిష్ట పరచండి

## -ఏఐటీయూసీ డిమాండ్

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: భవననిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పటిష్ట పరచి పెండింగులో ఉన్న 46 వేల క్లెయిమ్ లను వెంటనే పరిష్కరించాలని ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ డిమాండ్ చేశారు. భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంఘం ఎఐటియుసి ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఆందోళనలో భాగంగా తాడేపల్లిగూడెం తాసీల్దారు కార్యాలయం వద్ద కార్మికులు ధర్నానిర్వహించారు.

సంక్షేమ బోర్డుకు అవసరమైన సిబ్బందిని నియమించి బోర్డుకు పాలక మండలిని ఏర్పాటు చేసి కార్మిక సంఘాల ప్రతినిధులకు బోర్డులో స్థానం కల్పించాలని ఆయన కోరారు. బోర్డులో నూతనకార్మికుల నమోదు కోసం గ్రామ, వార్డు సచివాలయాల్లో అవకాశం కల్పించాలని, వృద్ధాప్యం కారణంగా పని నుండి విరమించుకున్న కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా పింఛను ఇవ్వాలని, కార్మికుల వైద్యం కోసం వెల్ఫేర్ బోర్డు లో తగు నియమావళిని నిర్ధారించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికసంఘం ఎఐటియుసి రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేయాలని పిలుపు ఇచ్చింది. ఆ మేరకు తాడేపల్లిగూడెం తాసిల్దార్ కార్యాలయం వద్ద ఏరియా తాపీ వడ్రంగి, సెంట్రింగ్ , రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ , ఎఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఎఐటియుసి నాయకులు డి.సోమసుందర్, ఓసూరి వీర్రాజు, కళింగ లక్ష్మణరావు, భవననిర్మాణ కార్మికసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, ఏరియా కార్యదర్శి అత్తిలి బాబీ మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికులకు కూటమి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది దాటినా భవననిర్మాణ కార్మిక సమస్యలు అజెండా లోకి రాకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా తమ సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.

అనంతరం తాసిల్దార్ సునీల్ కుమార్ కు వినతి పత్రాన్ని అందచేశారు. సమస్యలను పై అధికారులకు తెలియపరుస్తామని తాసిల్దార్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు బోడపాటి నాగేశ్వరరావు , అధ్యక్షుడు దువ్వా శ్రీనివాస్, , జిల్లా నాయకులు అంకం భాస్కరరావు, రౌతు శ్రీనివాసరావు, మెండెం జేమ్స్ , కోడే సాయి బాలాజీ, ఏరియా కమిటీ నాయకులు పిల్లంగోళ్ల రాధాకృష్ణ, మాదు శ్రీను , తోట



సత్యనారాయణ , కాకర్ల రాంబాబు , రెడ్డి మురళికృష్ణ , దుడే నాగరాజు , బుద్దాల రాజు , మద్దూరు సత్యనారాయణ , సనమండ్ర విజయ్ , జేనుల గోవిందు , వీరమల్లు రాధాకృష్ణ , , యడ్లపల్లి శ్రీనివాస్ ,తాడేపల్లి రాజు , తోట మస్తాన్ రావు , గంధం నాగేశ్వరరావు , కామిరెడ్డి సత్యనారాయణ , అచ్యుత దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**గ్రామీణ కార్మికుల ధర్నా!**

రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు తాడేపల్లిగూడెం మండలంలోని పలుగ్రామాల నుండి గోదావరి గ్రామీణ భవననిర్మాణ కార్మికసంఘం , ఎఐటియుసి ఆధ్వర్యంలో



తరలివచ్చిన భవన నిర్మాణ కార్మికులు స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. వారు కూడా మరో వినతిపత్రాన్ని తాసిల్దార్ కు అందచేశారు.

కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు గంధం సత్యనారాయణ, కోశాధికారి కంకిపాటి రాజు, కమిటీ నాయకులు గోపిరెడ్డి నాగచంద్రరావు, పాలూరి సుబ్రహ్మణ్యం, నూకల సత్యనారాయణ, సిద్దిరెడ్డి సత్యనారాయణ , గండ్రోతు హనుమంతు, మద్దుకూరి నాగేంద్ర, తోట కోటేశ్వరరావు, పి.హరిశ్చంద్ర ప్రసాద్, కూనపాముల శేఖర్ తదితరులు నాయకత్వం వహించారు.



## ఎస్సీ కమీషన్ చైర్మన్ కె ఎస్ జవహర్‌కు శుభాకాంక్షలు

### - తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే

కందుకూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ కె ఎస్ జవహర్ ను విజయవాడ కార్పొరేషన్ పరిధిలోని ఎస్సీ కమీషన్ కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించిన అనంతరం శుభాకాంక్షలు తెలియజేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దళితులపై దాడులు , దౌర్జన్యాలు , బలవంతంగా భూములు లాక్కోవడం వంటివి జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని చైర్మన్ ను మోషే కోరగా సానుకూలంగా స్పందించిన చైర్మన్ జవహర్ దళితులపై దాడులు , దౌర్జన్యాలు , బలవంతంగా భూములు లాక్కోవడం వంటివి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడ జరిగిన కమీషన్ కు సమాచారం ఇస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని హామీ ఇచ్చినట్లు మోషే మీడియాకు తెలియజేశారు. చైర్మన్ ను కలిసిన వారిలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్ కుమార్ , ఉలవపాడు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆలూరి ఆనందరావు , తగరం సురేష్ తదితరులు ఉన్నారు.

## ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉత్తమ క్రీడాకారులకు పుట్టినిల్లు - ఎమ్మెల్యే దామచర్ల

### -ఒంగోలు క్రీడాకారులను అభినందించిన జనార్ధన్ రావు

ఒంగోలు,

ఉమ్మడి ప్రకాశం జిల్లా అన్ని రకాల క్రీడల్లో ఉత్తమ క్రీడాకారులకు పుట్టినిల్లు వంటిదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల. జనార్ధన్ రావు అన్నారు. మంగళవారం ఉదయం క్యాంపు కార్యాలయం వద్ద పెన్ కాక్ సిలాట్ ఆటలో విజేతలై, ఆయనను కలిసిన క్రీడాకారులను ఉద్దేశించి కాసేపు మాట్లాడారు. నిద్ర లేచి నప్పటి నుంచి మరలా నిద్ర పోయేంత వరకూ ప్రతి ఒక్కరూ వారివారి పనుల్లో ఎంతో బిజీగా ఉంటున్నారని, అయినప్పటికీ ప్రతి ఒక్కరికీ శారీరక వ్యాయామం ఎంతో అవసరం అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ శారీరక వ్యాయామాన్ని చేపట్టాలని, అందులో భాగంగా యోగా, వాకింగ్ తోపాటు ప్రతి రోజు వారికి కొంత సమయం పాటు ఇష్టమైన ఆటలో పాల్గొనడం ద్వారా మానసిక ఉల్లాసం కూడా పెరుగుతుందని అన్నారు. ఈ నెల 19,20వ తేదీలలో తమిళనాడు రాష్ట్రం లోని తిరుచురాపల్లి నగరం నందు ఉన్న కొంగునాడు ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన 6వ సౌత్ జోన్ పెన్ కాక్ సిలాట్ పోటీలు - 2025 నందు పాల్గొని విజేతలైన క్రీడాకారులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పెన్ కాక్ సిలాట్ అసోసియేషన్ డైరెక్టర్,ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఐ. దేవీ వర ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దామచర్లను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ పోటీలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తరుపున 110 మంది క్రీడాకారులు పాల్గొనగా, ఒంగోలుకు చెందిన క్రీడాకారులు ఓవరాల్ ఛాంపియన్ షిప్ నందు రెండో స్థానాన్ని సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనార్ధన్ రావును కలిసిన క్రీడాకారులలో బంగారు పతకాల విజేతలు వి. ముని శేఖర్ రెడ్డి, డి. శశిందర్ రెడ్డి, సయ్యద్ ఖాదర్ హుస్సేన్, కే. హేమంత్ రెడ్డి,కే. ప్రేమ్ కుమార్, పి. తరుణ్ కుమార్, డి. లీలావతి లతో పాటు సిల్వర్ పతక విజేతలు డి. కళావతి, కే. సాయిరామ్, డి. నాగేంద్ర బాబు తదితరులు ఉన్నారు. క్రీడాకారులను ఎమ్మెల్యే జనార్ధన్ రావు అభినందించిన కార్యక్రమంలో



ఏ.పి.పెన్ కాక్ సిలాట్ అసోసియేషన్ డైరెక్టర్ డాక్టర్ ఐ. దేవీ వర ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు పోతంశెట్టి దుర్గ, 44వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు వై. రామ కృష్ణ మూర్తి, ఏ.పి. పోలీస్ విభాగం పెన్ కాక్ సిలాట్ విభాగం హెడ్ కోచ్, సౌత్ జోన్ పెన్ కాక్ సిలాట్ ప్రధాన కార్యదర్శి పి. మనోజ్ సాయి, ప్రకాశం జిల్లా పెన్ కాక్ సిలాట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ అడపాల. వెంకటేశ్వర్లు,44వ డివిజన్ టీడీపీ కార్యదర్శి డి. నారాయణ,73వ బూత్ కన్వీనర్ ఎస్. శ్రీనివాస్, 79వ బూత్ కన్వీనర్ వి. చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టి.ఆర్.ఆర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమాచార హక్కుపై అవగాహన కార్యక్రమం




కందుకూరు

స్థానిక టిఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) - కందుకూరులో ఎన్ఎస్ఎస్ మరియు రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సమాచార హక్కుపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సమాచార హక్కు కార్యకర్త దాసరి ఇమ్మానుయేల్ హాజరయ్యారు. కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవికుమార్ మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు, ప్రతి వ్యక్తి సమాచార హక్కులు చట్టం గురించి తెలుసుకోవాలన్నారు. ముఖ్యఅతిథి దాసరి ఇమ్మానుయేల్ ప్రసంగిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించి, బాధ్యతాయుతంగా పనిచేయించగలిగే సత్తా సమాచార హక్కు చట్టానికి ఉందని విద్యార్థులకు ఉపదేశించారు. ప్రజాధనాన్ని ఖర్చు పెడుతున్న ప్రభుత్వాలను ఆ ఖర్చు లెక్కలను మరియు వివరాలను ప్రజలకు తెలియజేసే బాధ్యతను సమాచార హక్కు చట్టం ప్రభుత్వానికి ఎల్లవేళలా గుర్తు చేస్తుందని, ప్రజా ప్రయోజనకర సమాచారాన్ని ప్రభుత్వాలు స్వచ్ఛందంగా వెల్లడించాలని సమాచార హక్కు చట్టం నొక్కి చెబుతుందని వారు తెలియజేశారు. అందుచేత పౌరులు చైతన్యవంతులై, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, ప్రభుత్వాలు సుపరిపాలనను అందించేలా చేయగలిగే సత్తాను సమాచారకు చట్టం కల్పిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ డాక్టర్ ఎం శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజనీతి శాస్త్ర విభాగాధిపతి కోటపాటి నరేష్ రాజా, ఐక్యూ ఏసీ కో- ఆర్డినేటర్ డాక్టర్ పి.రాజగోపాల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటు చేసే ఉద్దేశమే పి4 (పబ్లిక్ - ప్రైవేట్ - పీపుల్ - పార్టనర్ షిప్)

### -పి4 కార్యక్రమంలో ప్రవీణ్ భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషయ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### - ఆర్థికంగా స్థిరపడిన ప్రతి ఒక్కరూ పి4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలనిఎమ్మెల్యే పిలుపు.



కందుకూరు,

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనతో, పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటు చేసే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం పి 4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ భాగస్వామ్యం) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు.. అట్టడుగున కుటుంబాలను పైకి తీసుకురావడం పి 4 ప్రధాన లక్ష్యమని తెలిపారు..ఈ సందర్భంగా కందుకూరు పట్టణానికి చెందిన కాకుమాని ప్రవీణ్ కుమార్ 5 మంది నిరుపేదలకు 2000/-ల ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారి చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ కొంతమంది పేదలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నప్పటికీ కొన్ని ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న తరుణంలో పేదరిక నిర్మూలన ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు %జూ%4కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. ఈ పిలుపునకు స్పందించిన కాకుమాను ప్రవీణ్ కుమార్ 5గురు పేదలకు ఒక సంవత్సరం పాటు ప్రతినెల ఆర్థిక సాయం అందించడం శుభ పరిణామం అని అన్నారు. నియోజకవర్గంలో ఆర్థికంగా స్థిరపడిన ప్రతి ఒక్కరూ, విదేశాలలో ఉండే ఎన్నారైలు %జూ%4కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపుతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచనల మేరకు తన పెళ్లిరోజు సందర్భంగా డబ్బులు వృధా చేయకుండా పేదలకు ఒక సంవత్సరం పాటు ప్రతినెల సాయం అందజేస్తానని తెలిపారు.

అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా గుడ్డ సంచులను పంపిణీ చేశారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారికి, కాకుమాని ప్రవీణ్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ %జూ%4 కార్యక్రమంలో భాగస్వాములైన కాకుమాని ప్రవీణ్ ను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్ కుమార్, చక్కా వెంకట కేశవరావు, కోటా కిషోర్ బాబు, కంకణాల వెంకటేశ్వర్లు, కోట వెంకట నరసింహం, కొత్తూరి సుధాకర్ రావు, ఇస్కాల మధు,ఇన్నమూరి శీను, ఓరుగంటి శివశంకర్, కొత్త నరేంద్ర, ముమ్మిడిశెట్టి శ్రీనివాసులు, రవ్వా శ్రీనివాసులు, కోట వెంకటేశ్వర్లు, వేమూరి సుధాకర్, మురారి శెట్టి వెంకటేశ్వర్లు తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

